بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 08.04.2022 (Telugu)**

# పవిత్ర రమజాన్ లో దుఆ ఆమోద నియమ నిబంధలు, తత్వము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం విశ్వాసభరిత ఉపదేశముల ప్రస్తావన

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 08.04.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్దహు లా షరీకలహు వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ అల్ బఖరహ్ అధ్యాయపు 187వ సూక్తిని పఠించి అనువాదము వినిపించిరి.

وَاِذَا سَاَلَكَ عِبَادِىۡ عَنِّىۡ فَاِنِّىۡ قَرِيۡبٌ ‌ؕ اُجِيۡبُ دَعۡوَةَ الدَّاعِ اِذَا دَعَانِ‌ۙ فَلۡيَسۡتَجِيۡبُوۡا لِىۡ وَلۡيُؤۡمِنُوۡا بِىۡ لَعَلَّهُمۡ يَرۡشُدُوۡنَ

అనువాదము: నా గూర్చి నా దాసులు నిన్ను అడిగినప్పుడు (నీవిట్లనుము) "నేను మీ సమీపము నందే యున్నాను. నేను ఆరాధకుని ప్రార్థనను స్వీకరింతును. (ప్రార్థనలు చేయు) వారు సన్మార్గమును అవలంభించుటకు సావధానులై నా ఆదేశమును వినవలయును. నా యందు విశ్వాసము వుంచవలయును.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. ప్రస్తుతం మనము అల్లాహ్ తఆలా కృపానుసారము రమజాన్ నెలలో వున్నాము. ఈ మాసము దుఆల ఆమోద మాసము. అల్లాహ్ తఆలా ఈ నెలలో ప్రత్యేక శుభము ల చెలిమను జారీ చేసెను. ఈ నెలలో మానవుడు తన ప్రతి కర్మను అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు చేస్తుంటాడు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించిరి. ఈ నెలలో స్వర్గ ద్వారములు తెరువబడుతాయి, నరక తలుపులు మూసివేయబడుతాయి. షైతాన్ బంధించబడును. సాధారణ పరిస్థితులలో షైతాన్ పూర్తి స్వేచ్ఛగా వుండును. కాని రమజాన్ మాసములో అతను బంధించబడును. అల్లాహ్ తఆలా తన ప్రసన్నత కొరకు ఉపవాస వ్రతమును ఆచరించువారిని పూర్తిగా తన సంరక్షణలో తీసుకొంటాడు. ఉపవాసకునికి ప్రతిఫలము నేనే స్వయంగా అవుతానని అల్లాహ్ తఆలా తెలిపెను. ఇదెంత గొప్ప శుభవార్త.

నేను పఠించిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తి రమజాన్ విధింపు, ప్రాముఖ్యత, ఆదేశములు, ఉపవాసముల ప్రాధాన్యత గురించి గల సూక్తుల మధ్యలో వచ్చినది. ఇందులో అల్లాహ్ తఆలా దుఆ ఆమోద పద్ధతి గురించి సూచించాడు. దయామయుడైన అల్లాహ్ దాసులైన వారి గురించి లేదా దయామయుని దాసులగు కోరిక గల వారి గురించి ఇట్లు తెలిపెను. చింతించకండి, నేను మీకు సమీపములోనే వున్నాను. నా గుణములన్నిటి గురించి నమ్మకము, విశ్వాసము కలిగి వుండండి. అనంతరం మీరు దుఆ ఆమోద

దృశ్యములను ఎలా చూస్తారో మీరే తెలుసుకొందురు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. వైభవోపేతుడైన అల్లాహ్ తన ప్రాణుల కొరకు దుఆ రూపంలో ఒక కరుణా ద్వారము తెరిచెను. ఎవరైనా ఈ ద్వారములో రోధిస్తు ప్రవేశింతురో వారికి అల్లాహ్ తఆలా పవిత్రత, పరిశుద్ధత చద్దరు ధరింపజేయును.

దుఆ ఆమోదము కొరకు ఎటువంటి పరిస్థితి ఏర్పడవలెను? దీని గురించి వారు అలైహిస్సలాం ఇట్లు తెలిపిరి. ఆచరించని వ్యక్తి దుఆ చేయక అల్లాహ్ తఆలాను పరీక్షించినవాడగును. కనుక దుఆ చేయక ముందే తమ శక్తియుక్తులన్నిటిని వినియోగించవలెను.

ఈ అంశమును అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లు తెలిపెను. అనగా అతడిట్లు సూచించెను. وَالَّذِيْنَ جَاهَدُوْا فِيْنَا لَنَهْدِيَنَّهُمْ سُبُلَنَا అనగా 'మాతో కలియుటకు ప్రయత్నించు వారికి మేము తప్పక మా మార్గముల వైపు వచ్చుటకు వీలు కలిగింతుము.' కావున రమజాన్ నెల ప్రత్యేకంగా ఇటువంటి కృషి చేయు మాసము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నిర్లక్ష్యముతో అలసత్వము వహిస్తున్న ఒక వ్యక్తి, పూర్తి వేవికము, సంపూర్ణ వినయము, శిక్తమేర ప్రయత్నించిన మరొక వ్యక్తి వలె సమానంగా దేవుని అనుగ్రహముతో ఎలా ప్రయోజనము పొందగలడు.

కావున దుఆల ఆమోదము కొరకు కూడ మొదట తమ స్థితిగతులను మార్చుకొని అల్లాహ్ తఆలా వైపు అడుగులు వేయవలసిన అవసరమున్నది. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు ఉపదేశించారు. దాసుడు నా వైపు ఒక అగుడు నడుస్తు వచ్చినప్పుడు నేను పరగెత్తుకుంటు అతని వైపు వెళతాను. కనుక అల్లాహ్ తఆలా మనపై ఎంతో కరుణ కురిపించినప్పుడు వినయము, విశ్వసనీయత తప్పక చూపవలెను. మేము నమాజులు చదవుతాము, అల్లాహ్ తఆలా ఆదేశములను పాటిస్తాము, ప్రజల హక్కులు చెల్లిస్తామని కేవలం రమజాన్‌లో చెప్పడం సరిపోదు. రమజాన్ గడిచిన తర్వాత అల్లాహ్ తఆలా ఆదేశములను విస్మరించినచో లాభము లేదు. ప్రాపంచికము మనమై ఆధిక్యత సాధించుకున్నచో నేను దుఆలు చేయువాని దుఆలను వింటానని అల్లాహ్ తఆలా ప్రకటిస్తున్నాడు కాని నా దుఆలను వినడం లేదని అల్లాహ్ తఆలాపై ఫిర్యాదు చేయకూడదు. అల్లాహ్ తఆలా ఎల్లప్పుడు తన దాసులను తన ఆప్యాయత నీడన చేర్చుకోవాలని ప్రయత్నించును. ఒక తల్లి తప్పిపోయిన బిడ్డ దొరికినప్పుడు ఎంత సంతోషిస్తుందో, ఒక బాటసారి ఎడారిలో తన సామాగ్రిని మోస్తున్న ఒంటెను పోగొట్టుకున్న తర్వాత ఆ ఒంటె లభించినప్పుడు ఎంత ఆనందపడుతాడో అంత కంటే ఎక్కువ తన దాసుడు తన వైపు తిరిగి వచ్చినప్పుడు అల్లాహ్ తఆలా ఆనందపడుతాడు.

కావున ఈ అనుగ్రహముతో భాగము పొందువారుగుటకు మనము కృషి చేయవలెను. అల్లాహ్ తఆలా ప్రీతిని పొందు కృషిని తగ్గించకూడదు. అందుకే ఈ అంశము గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కొన్ని ఉపదేశములను నేను ఇప్పుడు ప్రవేశపెట్టుతున్నాను.

వారు అలైహిస్సలాం ఇట్లనిరి. మన ప్రాపంచిక జీవితములో కూడ మన ప్రతి కర్మకు ఒక ఫలితము తప్పక వెలుడుతుంది. అలాగే ధర్మము గురించి కూడ ఒక చట్టము గలదు. అల్లాహ్ తఆలా రెండు సామెతలను స్పష్టంగా తెలిపినాడు. అనగా ఎవరైతే అల్లాహ్ తఆలాను పొందుటకు సంపూర్ణ కృషి చేస్తారో వారి ఈ కర్మల ఫలితంగా మేము తప్పకుండా వారికి మా దారి చూపుతాము. ఎవరైతే దుర్మార్గమును అవలంభించి, సన్మార్గమును వీడదలచినారో మేము తప్పకుండా వారి హృదయములను

దుర్మార్గములో పడవేస్తాము.

వారు (అ) ఇట్లనిరి. మానవుని హృదయముపై అనేక స్థితులు వస్తుంటాయి. తుదకు అల్లాహ్ తఆలా పవిత్ర ఆత్మల బలహీనతను దూరము చేస్తాడు. పవిత్రత, సత్కర్మల శక్తిని స్వయాన బహుకరిస్తాడు. మరో చోట అల్లాహ్ తఆలా ఇట్లనెను. మాతో కలియుటకు ప్రయత్నించు వారికి మేము తప్పక మా మార్గముల వైపు వచ్చుటకు వీలు కలిగింతుము. ఇదొక వాగ్దానము. ఇందుకు దుఆ కూడ నేర్పించెను. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ అనగా 'మమ్మును సత్పథమున నడిపించుము.' కావున దీనిని దృష్టియందుంచు కొని నమాజులను దుఃఖముతో సలుపవలెను. అభివృద్ధి చెందిన, అనుభవము పొందిన వారిలో చేరుటకు కూడ ఆశించవలెను.

ఖాదియాన్‌లోని ఒక సంఘటన ఎవరో ఇట్లు తెలిపినారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి ఒక అనుచరుడు మస్జిద్ ముబారక్‌లోని ఒక మూలకు నిలబడి నమాజ్‌లో చాలా దుఃఖముతో ఏడుస్తు చేతులు కట్టుకొని దుఆ చేస్తుండెను. చాలా శ్రద్ధతో వినగా వారు اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ను పదే పదే చదువుతుండిరి.

వారు (అ) ఇట్లనిరి. ప్రపంచములో చేయబడుతున్న వ్యాపారములలో మానవుడు ఎంతో కొంత కష్టపడవలసి వుండును. అతడు కాళ్లు చేతులు ఊపినప్పుడు అల్లాహ్ తఆలా కూడ కొంత అనుగ్రహించును. ఇదే విధంగా దైవ మార్గములో కూడ కష్టపడినవారే ఉత్తమ స్థాయికి చేరుకొందురు. ఇట్లనిరి. అల్లాహ్ తఆలాను పొందుటకు కష్టపడవలసి వుంటుంది. విత్తనమును నాటిన తర్వాత పర్యవేక్షణ, నీటిపారుదల లేనిదే అది బ్రతకక స్వయంగా ఎండిపోవును. ఇలాగే ప్రతి రోజు ఓ అల్లాహ్ మాకు సహకరించమని దుఆ చేయనిదే, స్మరించనిదే మీరు కూడ దైవానుగ్రహమును పొందలేరు.

ఇట్లనెను. ..... وَالَّذِيْنَ جَاهَدُوْا فِيْنَا తనకు సాధ్యమైనంత వరకు ప్రయత్నము చేయవలెనని ఇందులో సూచించబడెను. ఇరవై అడుగులు త్రవ్విన తర్వాత నీళ్లు ఉబికే అవకాశముండగా రెండు అడుగులు మాత్రమే త్రవ్వి అలసిపోకూడదు. ప్రజలు ప్రపంచ సంపద కొరకు బాధలను భరిస్తారు. తుదకు కొందరు ఇందులోనే నాశనమైపోతారు. కాని అల్లాహ్ తఆలా కొరకు ఒక ముళ్లును కూడ భరించుటకు సిద్ధముగా లేరు.

అల్లాహ్ తఆలా ఇట్లు తెలిపెను. మా మార్గములో ప్రయత్నించినవారు సన్మార్గము పొందుదురు. దీని భావమేమనగా ఈ మార్గములో సందేశహరునితో కలిసి కృషి చేయవలెను. ఒకట్రెండు గంటల తర్వాత పారిపోవుటను కృషి అనలేము.

ఇంకా పశ్చాత్తాపము, ఇస్తిగ్ఫార్ వైపు సూచిస్తు వారు (అ) ఇట్లనిరి. పశ్చాత్తాపము, ఇస్తిగ్ఫార్ అల్లాహ్ తఆలాను పొందుటకు కారణమగును. అనుచరుల జీవితమును చూడండి. వారు సాధారణ నమాజులకు బదులుగానే అంతటి గొప్ప స్థాయిలను పొందినారా. కాదు! ఎందుకనగా వారు అల్లాహ్ తఆలా ప్రీతిని పొందుటకు తమ ప్రాణాలను సైతం లెక్క చేయలేదు. గొర్రెలు, మేకల వలె ప్రాణాలర్పించారు. దాని తర్వాతనే వారికి ఆ స్థాయి లభించినది.

దుఆ ఒక మృత్యువు అని గుర్తుంచుకోండి. మరణము సమయమున ఒక బాధ, దుఃఖము కలిగినట్లే దుఆ సందర్భమున బాధ, ఉత్సాహము తప్పనిసరి....మొట్టమొదట మానవుడు పాపముల నుండి పూర్తిగా పవిత్రమగుటకు దుఆ చేయుట చాలా అనివార్యము. ఈ దుఆ ఆమోదించబడినప్పుడు, మానవుడు అన్ని రకాల మలినములు, దుష్టత్వముల నుండి అల్లాహ్ తఆలా దృష్టిలో దూరమైనప్పుడు

మానవుని ఇతర ప్రాపంచిక అవసరాల కొరకు గల ఇతర దుఆలు చేయవలసిన అవసరమే వుండదు. అవి వాటంతట అవే పూర్తి అవుతుంటాయి. పాపముల నుండి పవిత్రమగుటయే అన్నిటికంటే కష్టతరమైన, కృషి చేయవలసిన విషయము. దుఆ కూడ చాలా కష్టమును ఆశించును. ఎవరైతే కష్టపడరో అల్లాహ్ తఆలా కూడ వారిని పట్టించుకోడు. అతని నుండి అల్లాహ్ దూరమగును. ఇచట తొందరపాటు, చలాకీతనము పనికిరాదు. ఈ విషయములను పాటించులకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించు గాక! అల్లాహ్ తఆలాతో గట్టి సంబంధము ఏర్పడుటకు ఈ రమజాన్ మనకు ఉపయోగ పడుగాక!

ప్రపంచ పరిస్థితుల కొరకు దుఆ చేయండి. అల్లాహ్ తఆలా ప్రపంచమును వినాశనము నుండి రక్షించుగాక! వారికి తెలివి తేటలు ప్రసాదించుగాక! వీరు తమను పుట్టించినవారిని గుర్తింతురుగాక!

హుజూరె అన్వర్ ఇట్లనిరి. నేను జుమా నమాజ్ తర్వాత ఒక వెబ్‌సైట్ మరియు ఒక మొబైల్ అప్లికేషన్‌ను ప్రారంభించెదను. వీటిని ఎమ్.టి.ఏ. తయారు చేసినది. ఇందులో 313 బద్రీ అనుచరుల గురించి నా ఖుత్బాలను సమకూర్చబడెను. ఈ వెబ్‌సైట్‌లో పాఠకులు బద్రి అనుచరుల గురించి సిద్ధము చేసిన వివరములను పఠించగలరు. ప్రతి అనుచరుని గురించి ప్రశ్నోత్తరాల ఒక క్విజ్ కూడ గలదు. ఇలాగే ప్రయోజనము కలిగించే చిత్ర పటములు, క్రొత్త పదాల అర్థములు, అరబి పేర్లను ఎలా ఉచ్ఛరించ వలెనో వినవచ్చును.

అల్లాహ్ తఆలా ఈ వెబ్‌సైట్‌ను ప్రజలకు ఉపయోడపడేటట్లు చేయుగాక! ఆమీన్.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మంయ్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమంయ్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |
| ........................................ | ........................................ |